# మండుతున్న మధ్యాహ్నం

టి. జె. మోహనరావు

ఊరంతా నిశ్శబ్దంగా ఉంది. నిశరాత్రివేళ నిశ్శబ్దాన్ని భంగపరుస్తూ నిశాచరి గుడ్లగూబ గుబ గుబ మంది. సుగుణ మంచమెక్కి పదిహేను రోజులైంది కటికి లంఖణాలు. ఇంట్లో ఎవరూ నిద్రపోవడంలేదు. కానీ ఇంటి నేదో శని గ్రహం ఆవరించినట్లుంది. ఎవరూ మాట్లాడాలనే ఉత్సుకతలోలేరు. అమ్మా .. తిరిగి నిశ్శబ్దం--- ఊఁ అని పెద్దగా మూల్గి మరోవైపుకు తిరిగింది సుగుణ. అందరి మోముల్లోనూ దైన్యత దృగ్గోచరమౌతోంది. రామయ్య ఖంగారుగా సుగుణ దగ్గరకొచ్చాడు. హఠాత్తుగా మారిన ఈ దశకు రామయ్య గుండె గుభీలుమన్నది. అప్పటివరకు నిశ్శబ్దంగా నిద్రిస్తున్న కుక్కలొక్కమారే మొరగనారంభించినై. దాదాపుగా గ్రామంలోని కుక్కలన్నీ అందుకుని గ్రామానికేదో ప్రమాదం వాటిల్లే సమయమాసన్నమైనట్లు మొరుగుతోన్నై. దూరాన్నెక్కడిదో కారుమోత విన్పిస్తోంది. కుక్కల రోదనకు కొందరు మేల్కొనక పోలా! ఆఁయేమిటోలే వెధవకుక్కలంటూ సాజాతగా మిగత నిద్రలో పడ్డారు. నిశ్శబ్దంగా ఉన్న వాతావరణంలో, నిశ్చలమైన చెఱువులో బెడ్డలువేస్తే కలిగే అలజడి, ఆందోళన కల్గించినై కుక్కల మొరుగులు. రామయ్య లాంతరు తీసుకొని పైమీదిపంచన్నా లేకుండా పరుగు పరుగున వైద్యుడి వద్దకెళ్ళాడు.

సుగుణ పవిక్రిందెట్టు మీదెట్టుగా ఉంది, దీర్ఘశ్వాస నిట్టూర్పులు జీవితంలో కల్గిన కష్టసుఖాలు బాధలు అసంతృప్తి ఆవేదన నిబిడీకృతమైఉన్నై ఆ నిట్టూర్పుల్లో. జీవితపు టనుభవమంతా కరగించి పోత పోసినట్లుంది సుగుణ మోము. అయితేయేం జబ్బు సుగుణను పీల్చేసింది. ఎప్పుడూ ఊఁ అనిగానీ చిర్రునచీదిగానీ ఎరుగదు. ఇప్పుడు తిరిగి దక్కుతుందోలేదో అనుమానంగా ఉంది. అమ్మా ఆయన కబురేమైనా తెలిసిందా?

తన జీవితమంతా వెంకటేశ్వర రావేననుకుంది. కాని ఇలా ఎతబంధం ఏర్పడుతుందని ఆమె ఎన్నడూ అనుకోలేదు. వెంకటేశ్వర్రావు అరెస్టయాడు. ఇప్పటికి పదిమాసాలకుపైగా అయింది. అబ్బ!!! ప మాసాలు! ఇప్పుడా రోజులనన్నింటి నెలా గడపిందో సుగుణకు ఆశ్చర్యంగా ఉంది. మొదట్లో ఎంత ఏడ్చిందో ఎవరికి తెలుసు కాని ప్రథమంగా "డిటిన్యూగా తీసుకెళ్ళారనీ. ఇంతమాత్రానికే భయపడగూడదు ప్రభుత్వం తనపైనేగాక ఇంక ప్రజలపైగూడ తన నిరంకుశ విధానాన్ని అహింసను జపిస్తూ అమలు జరుపుతుందనీ. వాటన్నిటినీ ఎదుర్కొని తనులేని లోపాన్ని మరింత ఉత్సాహంతో పూరించమనీ భర్తనుండి ఉత్తరమొచ్చింది. నాటినుండే ఎంతోనేర్పు అనుభవంగలదానిలా అవి రామకృషిసల్పేది. గ్రామంలోని ప్రజాపీడకుడు సుగుణను లొంగదీయాలని పోలీసుల్ని హోంగార్డుల్ని సుగుణ ఇంటిపైకి తీసుకొచ్చి సామానంత సర్వనాశన మొనర్చి "ఒసీ ఇప్పుడెవరే నీరంకు మొగుడు" అంటూ నోటనుచ్చరించరాని కారుకూతల్కి కూసాడు. ఇవన్నీ ఎంతో సహించింది, కానీ తన భర్తనుండి రెండు మాసములౌతోంది ఉత్తరమొచ్చి. అతని క్షేమసమాచారాలు తెలవటంలేదు. ఇంటికిచ్చే అలవెన్సు ఆగిపోయింది. బ్రతకాడో లేదోనన్న అనుమానానికి తావులేకపోలేదు. ఈ బెంగతో సుగుణ ఆరోగ్యం నానాటికి క్షీణించసాగింది. విషజ్వరంతో ఇప్పుడు బాధపడుతోంది. డాక్టరు చూచి పెదవి మలిచాడు. ఏదో మందువ్రాసి దాన్ని త్వరగా వాడితే కొంత